సిలిండర్ పేలి ఇద్దరికి గాయాలు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 17: బండలింగాపూర్‌లో సిలిండర్ పేలి ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. బండలింగాపూర్‌కు చెందిన ఎర్రం శంకర్ – సుభద్ర దంపతులు తమ చిన్నకొడుకు రాముతో కలిసి రేకుల షెడ్డు వేసుకొని నివాసముంటున్నారు. శనివారం ఉదయం షెడ్డుకు తాళం వేసి ఉపాధి హామీ పనులకు వెళ్లారు. కొద్దిసేపటి తర్వాత రేకుల షెడ్డు నుంచి దట్టమైన పొగలు వ్యాపించడంతో గమనించిన స్థానికులు మెట్‌పల్లి అగ్నిమాపక కేంద్రానికి సమాచారమిచ్చి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో షెడ్డులోని వంటగ్యాస్ సిలిండర్ పేలి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించిన మహ్మద్ షాహిద్, జంగ దేవమ్మకు గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. షాహిద్‌ను చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. స్వల్పంగా గాయపడ్డ దేవమ్మ మెట్‌పల్లి దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఈ ఘటనలో రూ. 2 లక్షల నష్టం జరిగినట్లు బాధితులు వాపోయారు. ప్రమాద స్థలాన్ని ఇబ్రహీంపట్నం పోలీసులు పరిశీలించారు.

పోసానిపేటలో

కథలాపూర్, ఫిబ్రవరి 17 : పోసానిపేటలో చింతకుంట లత తన ఇంట్లో వంట చేస్తుండగా సిలిండర్ గ్యాస్ లీకై గదిలోని వస్తువులకు మంటలు అంటుకున్నాయి. సమీపంలో ఉన్నవారు వచ్చి సిలిండర్‌ను బంద్ చేసి మంటలను ఆర్పేయడంతో పెద్ద ప్రమా దం తప్పింది.

గంజాయి ముఠా పట్టివేత

గొల్లపల్లి, ఫిబ్రవరి 17: చిల్వకోడూర్ టీ జంక్షన్ రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయితో వస్తున్న మారంపల్లి లక్ష్మణ్, దొమ్మాటి కార్తీక్ ను పట్టుకుని వారి నుంచి గంజాయి, చరాస్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వివరా లను శనివారం గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రఘుచందర్ వెల్లడించారు. జగిత్యాల మండలం బాలపల్లికి చెందిన లక్ష్మణ్, గొల్లపల్లి మండలం అబ్బాపూర్‌కు చెందిన కార్తీక్ పెగడపల్లికి చెందిన అజయ్ ద్వారా ఒడిశాకు చెందిన నూకరాజు వద్ద గంజాయి కొని స్థానికంగా విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో నిందితులు ఈ నెల 14న బైక్‌పై బయలుదేరి, 15న ఒడిశాలోని నూకరాజును కలిసి గంజాయి, చరాస్ తీసుకుని, రూ. 15 వేలు, మొబైల్ ఇచ్చారు. ఈ నెల 16న బైక్‌పై భద్రాచలం, కరీంనగర్ మీదుగా అబ్బాపూర్ వస్తుండగా చిల్వకోడూర్ టీ జంక్షన్ వద్ద సీఐ రాంనరసింహా రెడ్డి, గొల్లపల్లి ఎస్ఐ సతీశ్ నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి 13.24 కిలోల గంజాయి, 40 గ్రాముల చరాస్, రెండు సెల్ ఫోన్లు, పల్సర్ బైక్ స్వాధీ నం చేసుకున్నారు. వీటి విలువ రూ. 2,65, 640 ఉంటుందన్నారు. లక్ష్మణ్, కార్తీక్‌ను కోర్టులో హాజరు పరుస్తామని చెప్పారు. అజయ్,నూకరాజు కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ధర్మపురి సీఐ రాం నరసింహారెడ్డి, గొల్లపల్లి ఎస్ఐ సతీశ్, సిబ్బంది ఉన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT : HANAMKONDA

O.S. No. 551 of 2022.

Between: -
Smt. Manda Hepsiba ...Plaintiff.
AND
Mandalozu Satyanarayana & another ...Defendants.

SUMMONS

To
Def.No.1: Mandalozu Satyanarayana, S/o. Ramachandram, age 58 years, occ: Postal employee, R/o. care of Smt,.N.Kavitha @ Mandalozu Kavitha @ Venkataramana, Telugu Lecturer, Government Degree College, Metpalli (Villagle & Mandal), Jagtial District, T.S.
Def.No.2. Smt.N.Kavitha @ Mandalozu Kavitha @ Venkataramanaa, W/o. Mandalozu Satyanarayana, age 45 years, occ: Telugu Lecturer, Government Degree College, Metpalli (Villagle & Mandal), Jagtial District, T.S.

WHEREAS the Plaintiff has instituted a suit against you for recovery of money, you are summoned to appear in this court in person or by a pleader duly instructed on 28-02-2024 at 10.30 O"clock to answer the claim and further you are hereby directed to file written statement of your defence and to produce documents in your possession or power upon which you base your defence. TAKE NOTICE that in default of your appearance on the said date and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

BY ORDER OF THE HON'BLE COURT.
Date: 16-2-2024,
Sd/- **J.JEEVARATHNAM,** B.A.,LL.B., Advocate, Warangal.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 17: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకారాభివృద్ధి సంస్థ ప్రత్యేకాధికారి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో దళితబంధు పథకం కింద నిర్వహిస్తున్న వ్యాపార సంస్థలను శనివారం ఆయన తనిఖీ చేశారు. మొబైల్ టిఫిన్ సెంటర్, చెప్పుల దుకాణం, లేడీస్ ఎంపోరియం దుకాణాలను పరిశీలించారు. వ్యాపార నిర్వహణ, లాభనష్టాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇక్కడ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

మేడిపల్లి : మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

జగిత్యాల కలెక్టరేట్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆలయాల్లో పూజలు చేశారు.

ధర్మపురి,ఫిబ్రవరి17: ధర్మపురిలో ఘనంది చౌక్ వద్ద బీఆర్ఎస్ నాయకుడు చిలివేరి శ్యాంసుందర్ కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కాంక్షిస్తూ హోమం నిర్వహించారు. డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ సత్తెమ్మ, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు శేఖర్, రాజేశ్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి,ఫిబ్రవరి17: మెట్‌పల్లి ఖాదీ భండార్ వద్ద కేక్‌ను కట్ చేసి, మిఠాయి పంచిపెట్టారు. బీఆర్ఎస్, యువజన విభాగం నాయకులు శ్రీనివాస్, జగన్, శ్యాంప్రసాద్, ప్రణయ్, మనోజ్, నర్సయ్య, శ్రీధర్, పెద్ద నర్సయ్య, ముజీబ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెగడపల్లి, ఫిబ్రవరి 17: పెగడపల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పటాకులు పేల్చి, కేక్ కట్ చేసి, మిఠాయి పంపిణీ చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యదర్శి వెంకన్న పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 17: జగ్గసాగర్ రామాలయంలో కేసీఆర్ పేరున అర్చన చేయించారు. జగన్‌గౌడ్, నర్సింలు, రాజేశ్, లక్ష్మణ్‌గౌడ్, చిన్న అంజయ్య, ముత్తన్న, రవి, గంగారెడ్డి, మురళి, బాలరాజు పాల్గొన్నారు.

వెల్గటూర్, ఫిబ్రవరి17: వెల్గటూర్, ఎండపెల్లి మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. బీఆర్ఎస్ వెల్గటూర్ మండలాధ్యక్షుడు చల్లూరి రాంచందర్‌గౌడ్, ఎండపెల్లి అధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి కుమార్, నాయకులు రమేశ్, రవిగౌడ్, వెంకటేశ్, రాజ్ కుమార్, రియాజ్, చంద్రారెడ్డి, జగదీశ్వర్ గౌడ్, తిరుమలాచారి తదితరులున్నారు.

జగిత్యాలరూరల్, ఫిబ్రవరి 17 : కొల్వాయి రామచంద్రస్వామి ఆలయంలో కేసీఆర్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. సారంగాపూర్ మండలం అరిపెల్లిలో బీఆర్ఎస్ నాయకుడు ప్రసాద్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, గ్రామాధ్యక్షుడు రామకిష్టు ఉన్నారు.

కోరుట్ల, ఫిబ్రవరి 17: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అనిల్, మండలాధ్యక్షుడు రాజేశ్, ఎంపీపీ నారాయణ, వెంకట్రావు, ఎంపీపీ తోట నారాయణ, కౌన్సిలర్లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, సత్యం, లక్ష్మీనారాయణ, సజ్జు పాల్గొన్నారు.

బహ్రెయిన్‌లోని అండాలస్ గార్డెన్‌లో ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని శివాలయంలో పూజలు చేశారు. ఎన్నారై బీఆర్ఎస్ సెల్ అధ్యక్షుడు సతీశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బద్రి, రాజేందర్, సుమన్, కార్యదర్శులు రాజేందర్, కిరణ్ గౌడ్, రాజలింగం, దేవయ్య, తరుణ్, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 17 : వెంకటాపూర్‌లో ఎంపీపీ తోట నారాయణ కేక్‌కట్ చేసి, మిఠాయిలను పంచిపెట్టారు. యూసుఫ్‌నగర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేశ్‌గౌడ్ ఉపాధి హామీ కూలీల మధ్య కేక్ కట్ చేశారు. సంగెంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు భూమయ్య, మాజీ సర్పంచ్ నర్సయ్య కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలో ఎంపీపీ దశరథ్‌రెడ్డి కేక్‌కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కో–ఆప్షన్ సభ్యుడు చిన్నారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గోపి, మండల యూత్ అధ్యక్షుడు నరేశ్ ఉన్నారు.

మల్లాపూర్, ఫిబ్రవరి 17: మండల కేంద్రంతో పాటు, ముత్యంపేట, సంగెం–శ్రీరాంపూర్ గ్రామాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి దేవర సురేశ్‌రావు, వైస్ ఎంపీపీ నగేశ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆదిరెడ్డి పాల్గొన్నారు.

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 17 : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, ఉపాధ్యక్షులు మల్లేశం, రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జడ్పీటీసీ మహేశ్, కౌన్సిలర్లు రాజు, నవీన్, యూత్ అధ్యక్ష, కార్యదర్శులు గిరి, శరత్‌రావు, నాయకులు, పాల్గొన్నారు.

మేడిపల్లి, పిబ్రవరి 17 : మేడిపల్లిలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణి చేశారు. జడ్పీ ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావు, ఎంపీటీసీ దాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్తిరెడ్డి, మాజీ సర్పంచులు సురేశ్, అభిలాష్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

రాయికల్, ఫిబ్రవరి 17 : రాయికల్ లోని శివాజీ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. కౌన్సిలర్లు మహేశ్ గౌడ్, శ్రీధర్ బీఆర్ఎస్ నాయకులు శివ, రావిన్, వంశీకృష్ణ, సూర్య, వినోద్, శివ, రవితేజ పాల్గొన్నారు

మల్యాల, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. జడ్పీటీసీ రామ్మోహన్ రావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సుభాన్, మండల కోఆప్షన్ సభ్యుడు అజహర్, సహకార సంఘాల అధ్యక్షులు మధుసూదన్ రావు, సాగర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశంగౌడ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వైస్ఎంపీపీ ప్రసాద్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, విండో చైర్మన్ రాజనర్సింగరావు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మల్లారెడ్డి,ఎంపీటీసీలు మహేశ్, లక్ష్మణ్, కోఆప్షన్ సభ్యుడు నసీరుద్దీన్ ఉన్నారు.

కథలాపూర్, ఫిబ్రవరి 17 : కథలాపూర్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ భూమయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు నాగేశ్వర్‌రావు, అంజయ్య, సౌజన్య, గంగాధర్, మాజీ వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, విద్యాసాగర్‌రావు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బాలు, గంగా రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు రఫీ, నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 17 : జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసంలో రాష్ట్ర యువ నాయకుడు కార్తికేయ ఆధ్వర్యంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. శంకర్, నిరంజన్, రాము, రవీందర్, మొహమ్మద్, ఖాన్, సజీల్, ఇర్ఫాన్, కృష్ణారావు, సింహరాజు, శ్రీధర్, శేఖర్ ఉన్నారు.

ధర్మపురిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోరుట్ల పాల్గొన్న ప్రజా ప్రతినిదులు, బీఆర్ఎస్ నాయకులు

ఆటవీ జంతువులను కాపాడాలి

కొడిమ్యాల, ఫిబ్రవరి 17 : ప్రజలు ఆటవీ జంతువులను కాపాడడానికి సహకరించాలని రేంజర్ లత కోరారు. గంగారాంతండాలో శనివారం ఆటవీ జంతువుల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కొడిమ్యాల ఎస్ఐ సందీప్, డిప్యూటీ రేంజర్ మౌనిక, సెక్షన్ అధికారి రత్నమ్మ, బీట్ అధికారి సాయిరాం ఉన్నారు.

ధ్వజస్తంభానికి పూజలు

కొడిమ్యాల,ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో ధ్వజస్తంభానికి ఇత్తడి తొడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అనంతరం అన్నదానం చేశారు. రెడ్ స్టార్ యూత్ సభ్యులు తయారు చేసిన దేవస్థానం అధికారిక వెబ్ సైట్‌ను జగన్నాథ విష్ణువర్ధనాచార్యులు ప్రారంభించారు. ఆలయ పూజారి నాగరాజు రమేశ్ , కమిటీ సభ్యులు తదితరులున్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

కొడిమ్యాల, ఫిబ్రవరి 17 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని అడిషినల్ పీడీ మదన్‌మోహన్ ఆదేశించారు. శనివారం నల్లగొండలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూపారాణి, ఎంపీవో ప్రవీణ్, ఏపీవో సతీశ్ తదితరులున్నారు.

రైతులకు అవగాహన

మల్యాల, పిబ్రవరి 17 : సిరిసిల్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రామన్నపేటలో వరిలో విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు రాఘవేంధర్, రాజవర్ధన్, వేణుమాధవ్ పాల్గొన్నారు.

కథలాపూర్, పిబ్రవరి 17 : మండల కేంద్రంలోని రైతు వేదికలో సిరిసిల్ల జిల్లా జిల్లేల వ్యవసాయ కళాశాల బీఎస్‌సీ ఫైనల్ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో ఫమీనా, శేఖర్, వినీత, సుష్మశ్రీ, రైతులు పాల్గొన్నారు.

పోలీస్ కళా బృందం ప్రదర్శన

పెగడపల్లి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం ఎయిడ్స్‌పై పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. కళా బృందం సభ్యుడు గడ్డం రమేశ్ తదితరులున్నారు.

సమీక్షా సమావేశం

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 17 : మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో రమాదేవి శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించా రు. ఎంపీవో రవి బాబు, పర్యవేక్షకుడు గంగాధర్, ఏపీవో గంగాలక్ష్మణ్ ఉన్నారు.

టీకాలు పంపిణీ చేయాలి

మారుతీనగర్, ఫిబ్రవరి 17 : చిన్నారులకు అందించే టీకాలను సక్రమంగా పంపిణీ చేయాలని స్టేట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అతుల్ పి నెగిమ్ సూచించారు. శనివారం మెట్‌పల్లి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల వైద్య ఉప కేంద్రాల్లో చిన్నారులకు ఇచ్చే టీకాలను మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్‌రెడ్డితో పర్యవేక్షించి ఆరోగ్య కార్డులను పరిశీలించారు. ఇక్కడ వైద్యురాలు వాణీరెడ్డి, సూపర్‌వైజర్ ప్రభావతి, ఏఎన్ఎంలు సుజాత, సువర్ణ, ఝాన్సీ ఉన్నారు.

ఫేర్‌వెల్ పార్టీ

మల్యాల, పిబ్రవరి 17 : మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సి పాల్ శివ రామ కృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్

రాయికల్, ఫిబ్రవరి 17 : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని భౌతిక, జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు రాయికల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో బొడ్డుపల్లి రక్షిత(భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) మొదటి స్థానంలో, ఏ దాక్షాయిని (రాయికల్ కస్తూర్బా పాఠశాల) ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ విద్యార్థులు ఈ నెల 20న జగిత్యాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేశ్, రాజేశం, కార్తీక్, పద్మ, విజయకుమార్, రాజేందర్, రత్నాకర్, ఉమారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

PLOT FOR SALE

★**హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ,** బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

BUILDING FOR SALE

★గోదావరిఖని జిఎం ఆఫీస్ కాలనీ లోని మేయిన్ రోడ్‌కు ఉన్న ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ గల బిల్డింగ్ అమ్మబడును. మధ్య వర్తులు లేరు. ఇంటి ఓనర్ సెల్ నెంబర్: 7382437207
NTK-317412

ప్లాట్లు కొనబడును

★**హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల,** రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★**త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా** మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

NAME CHANGE

★**Gundla Pushpalatha W/o Gundla Venkatesham,** H.No. 12-10-46, Sardar Nagar, Sircilla Town, Rajanna Sircilla Dist. My Name was changed as **Gunda Pushpalatha W/o Gunda Venkatesham**
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
FOR SALE
EDUCATION
TO-LET
HEALTH CARE
REAL ESTATE
AUTO MOBILES
BUSINESS OFFER
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
" పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఉరేసుకొని యువకుడి మృతి

కొడిమ్యాల, ఫిబ్రవరి 17 : నాచుపల్లికి చెందిన చిర వంశీ (22) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం .. వంశీ సంవత్సరం క్రితం ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లి ఇటీవలే ఇంటికి వచ్చాడు. కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి రుక్కయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మండలంలో ఏలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ శనివారం తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువతి ఆత్మహత్య

మల్లాపూర్, ఫిబ్రవరి 17 : రాఘవపేటకు చెందిన ఆలకుంట పూజ(18) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ కిరణ్ కుమార్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం...పూజ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేనిసమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతిరాలి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

20 నుంచి బ్రహ్మోత్సవాలు

పెగడపల్లి, పిబ్రవరి 17: లింగాపూర్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ నెల 20 నుంచి 24 వ వరకు ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు కడారి మల్లయ్య, సభ్యులు కోరారు.

విద్యార్థులకు అభినందన

మేడిపల్లి, పిబ్రవరి 17 : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురష్కరించుకొని మేడిపల్లి జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో భీమారం మండలం లింగంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అన్నం మిత్రవింద మొదటి బహుమతి సాధించి, జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైంది. మూడో బహుమతి వంగ లక్ష్మణ్ సాధించాడు. పాఠశాలలో శనివారం మిత్రవింద, లక్ష్మణ్‌ను హెచ్ఎం ప్రకాశ్, గైడ్ టీచర్ సురేశ్ సత్కరించి అభినందించారు. ఉపాధ్యాయులు రాజయ్య, వెంకటరమణ, తిరుపతి, గంగాధర్, నాదర్, శేఖర్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 17 : చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. న్యూఢిల్లీలో ఈ నెల 7 నుంచి 14 వరకు జరిగిన మూడో ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జిల్లాకు చెందిన సాయిసృజన్, హర్షిత్ గోల్డ్, సారంగాపూర్ కేజీబీవీకి చెంద